నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, బీఆర్‌ఎస్ నాయకులు

నామినేషన్ వేయనున్న కేసీఆర్

## నేడు కామారెడ్డికి
# గులాబీ బాస్

**గులాబీ దళపతి,** సీఎం కేసీఆర్ నేడు కామారెడ్డికి రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి బరిలోకి దిగనున్న ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు నామినేషన్ వేయనున్నారు. అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించనున్నారు. కామారెడ్డి నుంచి పోటీచేస్తానని ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. బహిరంగ సభకు ప్రజలు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి.

– నిజామాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- డిగ్రీ కళాశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ
- కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు
- బహిరంగ సభకు పోటెత్తనున్న ప్రజానీకం

వివరాలు III లో

## బీసీ నేస్తం
# కేసీఆర్

వెనుకబడిన వర్గాలకు బీఆర్‌ఎస్‌తోనే గుర్తింపు



- బీఆర్‌ఎస్‌ను కాపాడుకోవడం బీసీల బాధ్యత
- రాష్ట్రంలో గులాబీ పార్టీ గెలవడం చారిత్రక అవసరం
- బీసీలంతా కలిసికట్టుగా కారు గుర్తుకే ఓటు వెయ్యాలి
- 'నమస్తే తెలంగాణ'తో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

3లో..

ఇంటర్వ్యూ

**యాభై ఏండ్ల కాంగ్రెస్** పాలనలో బీసీలను పట్టించుకోలేదు సరికదా.. కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదు. అదే కేసీఆర్ పాలనలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగింది. రాజకీయంగానూ సముచిత స్థానం దక్కిందని బీసీ బిడ్డ, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గత పాలకులు బీసీలను రాజకీయ వస్తువుగా మాత్రమే చూశారని, కానీ కేసీఆర్ మాత్రం సమస్య లోతుల్లోకి వెళ్లి బీసీలను ఆదుకున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే బీఆర్‌ఎస్ గెలవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. బీసీల నేస్తం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత వెనుకబడిన వర్గాలదేనని స్పష్టం చేశారు. ఇటీవల నిజామాబాద్‌కు వచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు చేసిన మేలును, మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన వివరించారు.

– నిజామాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

సీనియర్లకు మొండి'చేయి'

III లో..

## కాంగ్రెస్‌లో
# కల్లోలం



- పారాచూట్లకే టికెట్ల కేటాయింపు
- మనస్తాపానికి గురైన కాసుల, గంగారాం
- ఆత్మహత్యాయత్నం చేసిన బాలరాజు
- స్వతంత్రుడిగా బరిలోకి దిగనున్న గంగారాం

**బాన్సువాడ** కాంగ్రెస్ పార్టీలో కలకలం చెలరేగింది. పదేండ్ల నుంచి పార్టీకోసం పని చేస్తున్న తనను కాదని కొత్త వారికి టికెట్ ఇవ్వడంతో కాసుల బాలరాజు మనస్తాపానికి గురయ్యారు. నాయకత్వ తీరును నిరసిస్తూ ఆమరణ దీక్షకు కూర్చున్న ఆయన.. కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేశారు. మరోవైపు, జుక్కల్‌లోనూ మాజీ ఎమ్మెల్యే గంగారాం ధిక్కారస్వరం పెంచారు. కార్యకర్తల అభీష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

బాన్సువాడ/పెద్ద కొడప్‌గల్, నవంబర్ 8



బాలరాజును పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



బూర్గుల్‌లో మాట్లాడుతున్న హన్మంత్ షిండే

## నేను.. మీ నియోజకవర్గ బిడ్డను

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్‌లోకల్
- మరోసారి ఆశీర్వదించండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- నిజాంసాగర్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

2లో..